పలుచోట్ల చిరుజల్లులు

ప్రజాశక్తి - పాలకొల్లు

జిల్లాలోని పలు మండలాల్లో మంగళవారం ఉదయం నుంచి చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడటంతో వాతావరణం బాగా చల్లబడింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే పాలకొల్లు, భీమవరం, పెనుమంట్ర, మొగల్తూరు తదితర మండలాల్లో జల్లులు పడటంతో ముసురు వాతావరణం నెలకొంది. దీనికితోడు చలిగాలుల తీవ్రత పెరగడంతో జనం ఇబ్బందులు పడ్డారు. సార్వా మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్న సమయంలో చిరుజల్లులు పడుతుండటంతో రైతులకు అవస్థలు తప్పడం లేదు. ధాన్యం ఆరబెట్టేందుకు అవకాశం లేకపోవడంతోపాటు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.

విద్యార్థుల అగచాట్లు..!

వసతి, విద్యాదీవెనకు విద్యార్థి, తల్లి ఉమ్మడి బ్యాంకు ఖాతా నిబంధన

నాలుగున్నరేళ్లు గడిచాక ప్రభుత్వం కొత్త మెలిక పెట్టడంపై విమర్శలు

కాలేజీలకు వెళ్లడం మాని బ్యాంకుల చుట్టూ విద్యార్థుల ప్రదక్షిణలు

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 65,547 మంది విద్యార్థుల అవస్థలు

విద్యార్థులంతా రావడంతో బ్యాంకు పాస్‌బుక్‌కు మూడు రోజులకుపైగా సమయం

దూర ప్రాంత విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రభుత్వం విద్యార్థులను ముప్పుతిప్పలు పెడుతోంది. వసతి, విద్యాదీవెన సొమ్ము జమపై కొత్త మెలిక పెట్టింది. ప్రభుత్వం ఇప్పటి వరకూ తల్లుల ఖాతాల్లో ఈ పథకం సొమ్మును జమ చేస్తోంది. ఇప్పుడు హఠాత్తుగా తల్లి, విద్యార్థి ఉమ్మడి ఖాతా ఉండాలనే నిబంధన విధించింది. ఈ నెల 28న వసతిదీవెన సొమ్ము జమ చేయాల్సి ఉండగా రెండు వారాల ముందు ఈ నిర్ణయం ప్రకటించి ఈ నెల 24వ తేదీకి ఉమ్మడి బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ కాపీ సచివాలయాల్లో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కసారిగా విద్యార్థులంతా చదువులు వదిలి సొంత గ్రామాలకు పరుగులు తీస్తున్నారు. దూరప్రాంత విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. విద్యార్థులంతా ఒక్కసారిగా బ్యాంకులకు చేరడంతో ఏ బ్యాంకు చూసినా కిటకిటలాడుతోంది. ఉదయం వెళ్తే సాయంత్రానికి కూడా పని పూర్తవడం గగనంగా మారింది. ఒకేసారి విద్యార్థులు బ్యాంకు ఖాతాలు తెరవడంతో పాస్‌బుక్‌లు ఇచ్చేందుకు బ్యాంకులు మూడు రోజులకుపైగా సమయం తీసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఏలూరు జిల్లాలో వసతిదీవెన అందుకుంటున్న విద్యార్థులు 32,316 మంది ఉన్నారు. వీరికి ఈ ఏడాది తొలివిడత సొమ్మును ఏప్రిల్ 27వ తేదీన విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని విద్యార్థులకు రూ.30.96 కోట్లు సొమ్ము విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో 33,231 మంది విద్యార్థులకు వసతిదీవెన కింద రూ.31.69 కోట్లు జమ చేశారు. విద్యాదీవెన అందుకునే విద్యార్థులు రెండు జిల్లాల్లో 63,867 మంది ఉన్నారు. వీరంతా ఇప్పుడు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. అంటే నాలుగు నెలలు మాత్రమే ప్రస్తుత ప్రభుత్వ పాలనా కాలం ఉంది. ఎన్నికల తర్వాత ఏ ప్రభుత్వం ఏర్పడుతుందో ఇప్పుడేమీ చెప్పలేం. నాలుగు నెలల కాలానికి విద్యార్థులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులైతే ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడెక్కడో చదువుకుంటున్న విద్యార్థులు సైతం ఉమ్మడి బ్యాంకు ఖాతా తెరిచేందుకు సొంత గ్రామాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. చదువులు అటకెక్కడంతోపాటు ఛార్జీల రూపంలో రూ.వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

కొత్తగా తెరిచే తల్లి, విద్యార్థి ఉమ్మడి బ్యాంకు ఖాతాకు ఎటిఎం కార్డుగాని, నెట్‌బ్యాంకింగ్ సౌకర్యం ఉండకూడదని ప్రభుత్వం నిబంధన పెట్టింది. సొమ్ము జమైన తర్వాత కూడా విద్యార్థులు వస్తే తప్ప బ్యాంకు ఖాతా నుంచి సొమ్ము తీసుకోలేని పరిస్థితి కొనసాగనుంది. ప్రభుత్వం తీసుకుంటున్న అర్థంపర్థం లేని నిర్ణయాలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. తొలుత డిగ్రీ, ఇంజినీరింగ్ వంటి విద్య అభ్యసిస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థుల నుంచి నాలుగో సంవత్సరానికి చేరిన విద్యార్థులంతా బ్యాంకు ఖాతా తెరవాలని తెలిపారు. దీంతో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఖాతాలు తెరిచిన తర్వాత ఇప్పుడు అవసరం లేదన్నట్లు మాట్లాడటంపై విద్యార్థుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందిపెట్టడం వెనుక ఓట్ల రాజకీయం ఉందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నెల 24వ తేదీకి ఖాతా తెరవలేకపోయిన విద్యార్థుల పరిస్థితి ఏమిటో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

కలెక్టరేట్ వద్ద నినదిస్తున్న మున్సిపల్ కార్మికులు

ఆప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు

కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

మున్సిపాల్టీ పరిధిలో ఆప్కాస్‌లో పని చేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని సంఘాలను కలుపుకుని నిరవధిక సమ్మెకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్కాస్‌లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని నినాదాలు చేశారు. అనంతరం వాసుదేవరావు మాట్లాడారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు పూర్తవుతున్నా నేటికీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానన్న జగన్ ఆ మాట మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాల్టీల్లో పని భారం పెరిగి కార్మికులు తీవ్రంగా అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. ఇంజినీరింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న కార్మికులకు చట్టప్రకారం సెలవులు, కనీస వేతనం అమలు చేయడం లేదని విమర్శించారు. క్లాప్ డ్రైవర్లు నెలకు రూ.10 వేలు వేతనంతో ఎలా బతకుతారని ప్రశ్నించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు మున్సిపల్ కార్మికులకు అమలు జరగకపోవడం దారుమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులతో సంప్రదింపులు జరిపి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఒ కృష్ణవేణికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.ఆంజనేయులు, నీలాపు ఆదినారాయణ, నీలాపు రాజు, బంగారు వరలక్ష్మి, ధనాల చినపెద్దిరాజు, నిమ్మకాయల ధనలక్ష్మి, ఎస్‌కె.నాగూర్, నీలాపు దుర్గ పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

జిల్లాలోని సహకార సంఘాల అభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డిసిడిసి) రెండో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పిఎసిఎస్‌ల అభివృద్ధికి అవసరమైన వ్యాపార మార్గాలను గుర్తించామన్నారు. అన్ని పిఎసిఎస్‌ల కంప్యూటరీకరణ పూర్తయ్యిందన్నారు. 18 మహిళ డెయిరీ సహకార సంఘాలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి డిసిఒ కెసిహెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసిసిబి ఎజిఎం శంకర్‌నారాయణ, నాబార్డ్ డిడి అనిల్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

మత్స్యకారులకు మరింత ప్రోత్సాహం

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మత్స్యకారులకు అవసరమైన మరింత ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఓపెన్ ఆడిటోరియంలో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మత్స్యకార కుటుంబాలు ఉపయోగించుకోవాలన్నారు. చేపలు తినడం వల్ల మీ ద్వారా అందరికీ ఆరోగ్యాన్ని అందిస్తున్నారని కితాబిచ్చారు. కొత్త సాంకేతికను ఉపయోగించుకుని చేపలను నాణ్యతగా సాగు చేసుకోవాలని, వాటికి మార్కెట్ ధర కూడా బాగుంటుందని అన్నారు. మత్స్యకారులు ముందుకొస్తే మరిన్ని మినీ ఫిష్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఆరు నైపుణ్య శిక్షణ కేంద్రాలుండగా నరసాపురం మండలం పిఎం లంక గ్రామంలో అత్యాధునిక పరికరాలు, మెరుగైన ఫ్యాకల్టీ, ఎక్కువ సామర్థ్యంతో ఉందన్నారు. మత్స్యకారులు తమ ఆరోగ్యం, విద్యపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఐఎఎస్‌లు రేవు ముత్యాలరాజు, పూజలను స్ఫూర్తిగా తీసుకొని పిల్లలను చదివించాలన్నారు. నరసాపురం మండలంలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటుతో ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థులు చదువుకునేందుకు వస్తారని, వారిని చూసి ఆ ప్రాంతంలో ఉన్న పిల్లలు చదువుకునేందుకు ఎక్కువ ఉత్సాహం చూపిస్తారని అన్నారు. మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు అండ్రాజు చల్లారావు, ఎంబిసి ఛైర్మన్ పెంట్ర వీరన్న మాట్లాడారు. ముగ్గురు లబ్ధిదారులకు రూ.20 లక్షలు విలువైన మినీ ఫిష్ కంటైనర్ వాహనాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్‌విఎస్.ప్రసాద్, జెడ్‌పిటిసి తిరుమాని బాపూజీ, జిల్లా మత్స్యకార సంఘం ఉపాధ్యక్షులు నాగిడి భానుమూర్తి, కాసవరపు శ్రీనివాసు, జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్లు కొప్పనాతి నరసింహస్వామి, తిరుమాని సీతామహాలక్ష్మి, మైల వెంకట సుబ్బారావు, వాతాడి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సమాజం ఉండాలంటే ఆడ బిడ్డ బతకాలి

డిఎంహెచ్ఒ మహేశ్వరరావు

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ మగ బిడ్డల కోసమే చూస్తున్నారని, అసలు సమాజం ఉండాలంటేనే ఆడబిడ్డ బతికి ఉండాలని డిఎంహెచ్ఒ మహేశ్వరరావు అన్నారు. స్థానిక పిహెచ్‌సిలో మంగళవారం సాయంత్రం భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమాన్ని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సిహెచ్‌వి.రంగనాయుడు, డాక్టర్ స్వర్ణనిరంజని అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఆడబిడ్డ ఉండేలా చూడటంతోపాటు ఆ బిడ్డను చదివించి వారికి మంచి భవిష్యత్తు చూపాలని అన్నారు. అప్పుడే సమాజం బాగుంటుందన్నారు. ప్రతి ఇంట్లోనూ మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డను గౌరవించినప్పుడే ఆ ఇంటితోపాటు సమాజం కూడా బాగుంటుందన్నారు. కొందరైతే ఆడబిడ్డ పుడితే ఏదో నష్టం జరిగిపోయినట్లు భావిస్తున్నారని, ఇది సరికాదని అన్నారు. ప్రస్తుత రోజుల్లో మగ బిడ్డలతో సమానంగా ఆడబిడ్డలు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారన్నారు. ఆడబిడ్డను చదివించడమే కాకుండా వారికి 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు రక్తహీనతతో ఉన్నట్లయితే వారిని వైద్యులు పరీక్షించి రక్తహీనత లేకుండా ఇంజెక్షన్లు కూడా ఉచితంగా ఇస్తారన్నారు. ఆసుపత్రికి వచ్చేటప్పుడు 104 సౌకర్యంతోపాటు డెలివరీ సమయంలో అవసరమైతే జిల్లా ఆసుపత్రికి కూడా 104 ద్వారా తీసుకెళ్తారన్నారు. కార్యక్రమంలో డిపిహెచ్‌ఎన్ఒ జి.వెంకటరత్నం, సిహెచ్ఒ సత్యనారాయణ, సూపర్‌వైజర్లు శంకర్, అమ్మాజీ, నాగమణి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ మహేశ్వరరావు

శాస్త్రీయతను జీవన విధానంగా మార్చుకోవాలి

బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ అధికారి శ్రీనివాస్

ప్రజాశక్తి - పాలకోడేరు

బాల శాస్త్రవేత్తలుగా వచ్చిన వారంతా భవిష్యత్తులో శాస్త్రీయ విధానాన్ని జీవన విధానంగా మార్చుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ అధికారి మల్లుల శ్రీనివాస్ సూచించారు. గొల్లలకోడేరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో బాల శాస్త్రవేత్తలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (ఎపిసిఒఎస్‌టి), జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎన్నికైన బాల శాస్త్రవేత్తలకు, గైడ్ టీచర్లకు శిక్షణ నిర్వహించారు. దీనిలో భాగంగా బాల శాస్త్రవేత్తలకు మల్లుల శ్రీనివాస్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.రాజు, రిసోర్స్‌పర్సన్ జి.సుకుమార్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కె.లక్ష్మి, ఉపాధ్యాయులు కె.అజయకుమారి, ఎం.రాధ, పి.రేవతి, పి.శ్రీదేవి, పి.ప్రకాష్, ఎల్.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులతో శ్రీనివాస్, ఇతరులు

అర్హులందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంటి స్థలం మంజూరయ్యేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జగనన్న కాలనీలకు అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. అర్హత కలిగి స్థలం మంజూరు కానివారు ఒక్కరూ ఉండకూడదని స్పష్టం చేశారు. 90 రోజుల స్కీమ్ కింద అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. డివిజన్లవారీగా పెండింగులో ఉన్న దరఖాస్తులను ఆర్‌డిఒలను అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. సిద్ధాంతం, పెనుగొండ, తణుకు ప్రాంతాల్లో భూసేకరణపై ఆరా తీశారు. పెద్దలంక లేఅవుట్‌కు ప్రత్యామ్నాయ స్థలాన్ని చూడాలని ఆదేశించారు. ఇప్పటికే కేటాయించిన లేవుట్‌లకు వెళ్లడానికి అంగీకరించనివారి వివరాలను సేకరించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ కె.కృష్ణవేణి, భీమవరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులురాజు, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కె.చెన్నయ్య, హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ డాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

నా హయాంలోనే అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి నాడు, నేడు తన హయాంలోనే జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం కొత్తపూసలమర్రు గ్రామంలో రూ.25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో గ్రంధి మాట్లాడుతూ జనసేన, టిడిపి నాయకులు ప్రజలను మరోసారి మోసగించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. 2004కు ముందు గడపగడపకు కార్యక్రమంలో తాను తిరుగుతున్నప్పుడు భీమవరం మండలంలో అనేక సమస్యలను గుర్తించానన్నారు. గొల్లవానితిప్పరేవులో ఆనాడు 23 మంది పడవలో ప్రయాణిస్తూ దురదృష్టవశాత్తు మృతి చెందారని గుర్తు చేశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్‌టిఆర్ ఇక్కడ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ వంతెనను ఎందుకు నిర్మించలేదని ఆయన ప్రశ్నించారు. తాను 2004లో ఎంఎల్ఎగా ఎన్నికయ్యారు. యనమదుర్రు డ్రెయిన్‌పై నాలుగు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానన్నారు. నాగిడిపాలెం వంతెన నిర్మాణంలో అప్పటికే దిగబడిన పిల్లర్ స్థానంలో మరో పిల్లర్‌ను నిర్మించి వంతెనను ప్రజావినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. వేంద్ర వెళ్లే దారిలో 126 ఎకరాల భూమిని సేకరించి రూ.9 కోట్లతో 66 ఎకరాల్లో భారీ సమ్మర్ స్టోరేజీ ట్యాంకును నిర్మించానన్నారు. 82 ఎకరాల భూమిని సేకరించాను కాబట్టే టిడ్కో గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. భీమవరంలో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించడంతోపాటు ఆస్పత్రి నిర్మాణానికి రూ.పది కోట్లు విలువ చేసే నాలుగు ఎకరాల భూమిని తమ కుటుంబ సభ్యులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అప్పగించారన్నారు. చంద్రబాబు 2014లో 600కు పైగానే హామీలిచ్చి ఒక్క హామీనీ నెరవేర్చకపోయినా పవన్‌కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపిల సంఘం జిల్లా అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్‌పిటిసి కాండ్రేగుల నరసింహారావు, తహశీల్దార్ వై.రవికుమార్, పంచాయతీరాజ్ డిఇ జి.స్వామినాయుడు, గ్రామ సర్పంచి జల్లా కొండయ్య, ఎంపిటిసి తిరుమాని తులసీరావు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

కొట్టాయంకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - పాలకొల్లు

శబరిమలై వెళ్లే వారి కోసం నరసాపురం నుండి కొట్టాయం వరకూ ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే కమిటీ సభ్యులు జక్కంపూడి కుమార్ తెలిపారు. నరసాపురం నుంచి కొట్టాయంకు ఈ నెల 26, డిసెంబర్ 3వ తేదీల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రత్యేక రైలు బయల్దేరుతుందని, మరుసటి రోజు మధ్యాహ్నం 3.50 గంటలకు కొట్టాయం చేరుతుందని చెప్పారు. తిరిగి కొట్టాయం నుంచి ఈ నెల 27, డిసెంబర్ 4వ తేదీల్లో సాయంత్రం ఏడు గంటలకు ఈ ప్రత్యేక రైలు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 9 గంటలకు నరసాపురం చేరుతుందని వివరించారు.

మాట తప్పారు.. మడమ తిప్పారు

ఫుడ్‌పార్క్ కేసులు రద్దు చేస్తామంటూనే మరో రెండు కొత్త కేసులు

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం విమర్శ

సిపిఎం నేతలకు 41 సిఆర్‌పిసి నోటీసులు అందించిన పోలీసులు

నోటీసులు అందుకుంటున్న బలరాం, గోపాలన్, కళ్యాణి

ప్రజాశక్తి - భీమవరం

తుందుర్రు ఆక్వా ఫుడ్‌పార్క్ ఫ్యాక్టరీని తాము అధికారంలోకి రాగానే బంగాళాఖాతంలో కలుపుతానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ నాలుగున్నరేళ్లవుతున్నా ఏం చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు రద్దు చేస్తానని చెప్పిన జగన్ ఉద్యమకారులపై కొత్తగా కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. మాట మార్చను.. మడమ తిప్పను అంటూనే ఈ రెండు పదాలకు అర్థం లేకుండా మాట మార్చి.. మడం తిప్పారని ఘాటుగా విమర్శించారు. స్థానిక మెంటేవారితోటలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద మంగళవారం నర్సాపురం రూరల్ పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, డి.కళ్యాణి, కౌరు పెద్దిరాజు, నాయకులకు 41 సిఆర్‌పిసి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడారు. ఫుడ్‌పార్క్ ఉద్యమానికి సంబంధించి రెండు తప్పుడు కేసులు బనాయించి 41 సిఆర్‌పిసిని పోలీసులు అందజేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికే 10 అక్రమ కేసుల్లో కోర్టుకు హాజరవుతుండగా మరో రెండు కేసులు బనాయించారని విమర్శించారు. నివాసాల మధ్య ఆక్వా ఫ్యాక్టరీ వద్దని తుందుర్రు, కంసాలి బేతపూడి, జొన్నలగరువు, శేరేపాలెం ఇతర మత్స్యకార గ్రామాల ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. వందల మంది రైతులు, కూలీలు, మహిళలపై తప్పుడు కేసులు పెట్టి గత ఆరేళ్ల నుండి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలను అణచివేయడానికే సిపిఎం నాయకులపైనా, పోరాట నాయకులపైనా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అరోపించారు. జగన్ మాట తప్పి, మడంతిప్పినా సిపిఎం మాత్రం మడమ తిప్పకుండా పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

సిలిండర్ పేలిన ఘటనలో ఇద్దరు దుర్మరణం

మరో ముగ్గురికి గాయాలు

ఘటనపై పోలీసు, రెవెన్యూ అధికారుల విచారణ

ప్రజాశక్తి - ఆచంట

వల్లూరు పంచాయతీ పరిధి వల్లూరుతోటలో సోమవారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్ర గాయాల పాలైన వృద్ధ దంపతులు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వల్లూరుతోట గ్రామంలో సోమవారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగి ఆ ఇంట్లో నివాసం ఉంటున్న దంపతులు దివి వెంకట్రావు (75), దివి ఆదిలక్ష్మి (60), వారి కుమారుడు రత్నరాజు, కోడలు సావిత్రి, సమీప బంధువు ప్రశాంత్ గాయాల పాలైన సంగతి తెలిసిందే. వీరిని స్థానికులు హుటాహుటీన పాలకొల్లు ఆసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్ర గాయాలైన వెంకట్రావు, ఆదిలక్ష్మిలను మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమించి మంగళవారం మధ్యాహ్నం సమయంలో వెంకట్రావు మృతి చెందగా, కొద్దిసేపటికే ఆదిలక్ష్మి సైతం మృతి చెందింది. కోడలు సావిత్రి 50 శాతం కాలిన గాయాలవ్వగా, రత్నరాజు, ప్రశాంత్ స్వల్ప గాయాలతో పాలకొల్లులోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వల్లూరుతోటలో సిలిండర్ పేలిన ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు సిబ్బంది విచారణ చేపట్టారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. స్థానికులు తమకు అందుబాటులో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎఎంసి ఛైర్‌పర్సన్ చిల్లే లావణ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని చెప్పారు. నియోజకవర్గ కేంద్రం ఆచంటలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ఎంఎల్ఎ రంగనాధరాజు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ జయలలిత, నేతలు పెచ్చెట్టి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

తమకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలని లంకలకోడేరు పిహెచ్‌సి పరిధిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పిలు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పది నెలల ప్రోత్సాహకాల బకాయిలూ ఇప్పించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, తమకు ఇచ్చిన 15 రోజుల సెలవులతోపాటు పబ్లిక్ హాలిడేస్ కూడా ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సీనియర్ అసిస్టెంట్ రమేష్‌బాబు, గౌతమి, దేవిలక్ష్మి, రాజశ్రీ, సుజిత, స్రవంతి, కృష్ణవేణి, శైలజ పాల్గొన్నారు.

వినతి అందిస్తున్న ఎంఎల్‌హెచ్‌పిలు

ఏడు రోజుల్లో కులగణన పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈ నెల 27వ తేదీ నుంచి ఏడు రోజుల్లో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సహకారంతో కులగణన ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని భీమవరం డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శివప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) ఆధ్వర్యంలో పంచాయతీ సర్పంచులకు, ఎంపిటిసిలకు, సచివాలయ ఉద్యోగులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిఆర్‌డిఎ, ఎఒలకు కులగణనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఏలియమ్మ, ఎంపిడిఒ పి.పద్మజ, ఎఒ వి.పూర్ణబాబ్జి పాల్గొన్నారు.

ఆచంట:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సామాజిక సమానత్వానికి, విద్య, ఆర్థిక పురోగతికి ఎంతో దోహదపడుతుందని జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి జివిఆర్‌కెఎస్ఎస్.గణపతి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ పి.నరసింహప్రసాద్ అధ్యక్షతన కులగణనపై అధికారులతో సోమవారం సమీక్షించారు. సమావేశంలో గణపతిరావు మాట్లాడుతూ కుల గణనలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.నరసింహ ప్రసాద్, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఇఒపిఆర్‌డి.మూర్తిరాజు పాల్గొన్నారు.

పోడూరు : ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు సంక్షేమ పథకాల పారదర్శకతకు ప్రభుత్వం కులగణన చేస్తోందని డిపిఒ ఎన్‌విఎస్.ప్రసాద్‌యాదవ్ పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, సర్పంచులు ఎంపిటిసిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్‌వి కృష్ణారావు, ఎపిడిఒ సుహాసిని, జెడ్‌పిటిసి పెద్దిరాజు పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలోని నిర్వహిస్తున్న సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని ఎండిఒ శ్రీనివాస్ దొర అన్నారు. పెనుగొండలో టిటిడి కళ్యాణ మండపంలో మంగళవారం సమగ్ర కులగణన సర్వే అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గురుమూర్తి రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

చినమిల్లిపాడులో చర్చి ప్రారంభం

ఆకివీడు: రూ.2 కోట్లతో చిన్న గ్రామంలో ఇంత పెద్ద చర్చి నిర్మించడం ఆనందంగా ఉందని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్‌రాజు అన్నారు. చిన్నమిల్లిపాడులో నిర్మించిన చర్చిని మంగళవారం మోషన్‌రాజు ప్రారంభించి మాట్లాడారు. ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, డిసిసిబి ఛైర్మన్ నరసింహరాజు పాల్గొన్నారు.

మార్కులిస్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం డోర్ నెం. 13-8, సంతమార్కెట్ వీధి చెందిన పాలా దివ్య, D/o. పాల పెద్దిరాజు (లేటు) అను నా యొక్క 10th మార్క్ లిస్ట్ పోయినది. నా స్వగ్రామం అయిన వీరవాసరం నుండి జిరాక్స్ సెంటర్‌కి జిరాక్స్ తీయించుకొను నిమిత్తం ది. 01-11-2023వ తేదీన మార్గ మధ్యమున పడిపోయినది. మార్క్ లిస్ట్ నెం. **LL0162277.** దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పాల దివ్య
D/o. పెల పెద్దిరాజు (లేటు)
డో.నెం. 13-18, సంత మార్కెట్ వీధి
వీరవాసరం, పశ్చిమగోదావరి జిల్లా
సెల్: 9347893663

దళితులపై దాడులను అరికట్టాలి

భీమవరం రూరల్ :దళితులపై దాడులను అరికట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుండె నగేష్‌బాబు తెలిపారు. భీమవరంలోని మెంటేవారితోటలో మండల అధ్యక్షులు వర్ధనపు మోషే ఆధ్వర్యంలో మాల మహానాడు సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుండె నగేష్‌బాబు విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా దళితులను మోసం చేస్తూనే ఉన్నారని, ఎన్నికలు వచ్చినప్పుడు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్ప వారికి ఒరిగేదేమీ లేదని తెలిపారు. కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ యువజన అధ్యక్షులు మద్ద జైపాల్, భీమవరం మండల ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సామ్యూల్ రాజు, పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

కాళ్ల:పవన్‌కళ్యాణ్ ఆశయాల మేరకు సీసలిలో పేదలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశామని జనసేన గ్రామ అధ్యక్షులు నూకల బోగేంద్రబాబు అన్నారు. మంగళవారం సీసలిలో పేదలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోగేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి వారమూ 10 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందిస్తున్నామన్నారు. జనసేన ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజలకు నిత్యం సాయమందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వాస్యూరి కొండయ్య, జనసేన నాయకులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలే వైసిపిని మళ్లీ గెలిపిస్తాయి'

కాళ్ల: పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపిస్తాయని వైసిపి పెదఅమిరం గ్రామ అధ్యక్షులు వేగేశ్న జయ రామకృష్ణంరాజు అన్నారు. పెదఅమిరం పంచాయతీలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, ఎంపిపి శిరీష విశ్వనాథరాజు, జెడ్‌పిటిసి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పథకాలను తెలిపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గణేశ్న రాంబాబు, సత్యనారాయణ, కట్టా వెంకట్రావు, వీరమల్లు గంగయ్య పాల్గొన్నారు.

ఆలయంలో సౌకర్యాల్లేకపోవడం దారుణం

పెనుమంట్ర:కార్తీకమాసం వచ్చినా ఆలయానికి వచ్చే మహిళలకు రామేశ్వరస్వామి ఆలయ కమిటీ కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం దారుణమని టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు తమనంపూడి దుర్గారెడ్డి, మాజీ మంత్రి పితాని సత్యనారాయణకు తెలిపారు. మంగళవారం నత్తా రామేశ్వరం, సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామాల్లో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమంలో పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గారెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో జగన్మోహన్ రెడ్డి దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సత్తి సాయి ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపికి సాక రాజు గుడ్‌బై

పెనుమంట్ర:నెగ్గిపూడి మదర్ థెరిసా హెల్పింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సాక రాజు వైసిపికి రాజీనామా చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకుల తీరు తనకు నచ్చలేదని, అందుకే పార్టీ సభ్యత్వానికి, బూత్ కన్వీనర్‌కు పదవికి రాజీనామా చేశానని తెలిపారు. ఇక నుంచి పార్టీ కార్యకలాపాలకు తనకు ఎటువంటి సంబంధం లేదని ఎప్పటికీ న్యూట్రల్‌గానే ఉంటానని చెప్పారు.

ఫిష్ ఆంధ్రా మార్కెట్ ప్రారంభం

పెనుమంట్ర:నాణ్యమైన చేపలతో పాటు, రొయ్యలు వినియోగదారులకు ప్రతిరోజూ అందించనున్నట్లు ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి) అన్నారు. మంగళవారం పెనుమంట్ర మార్కెట్‌లో ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన లంకే వెంకటలక్ష్మి, పుల్లారావుకు రూ.10 లక్షల్లో రూ.6 లక్షలకు రూ.4 లక్షల రాయితీపై ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా మార్కెట్‌ను ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి వాసురెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలు అందుబాటులో ఉండేలా నిర్ణీత ధరకే కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచి భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

భీమవరం:ఈ నెల 27, 28 తేదీల్లో, విజయవాడలో రైతు, కార్మిక సంఘాలు నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని అఖిలభారత అగ్రగామి కిసాన్ సభ, రాష్ట్ర అధ్యక్షులు, లంక కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది దేశంలోని 500 సంఘాలు, ఢిల్లీలో 15 నెలల పాటు రైతు, కార్మికుల సమస్యలపై ధర్నాలు చేశారని గుర్తు చేశారు. అయితే ఆ సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ ఇప్పటివరకూ అమలు చేయలేదని విమర్శించారు. అన్ని పంటలకూ చట్ట ప్రకారం కనీస మద్దతు ధర అమలు చేసేటట్లు పార్లమెంట్‌లో చట్టం చేయాలని తెలిపారు. విజయవాడలో 27, 28 తేదీల్లో మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధర్నాలో రైతులు, కార్మికులు వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వీరవాసరం : ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నవుడూరు సెంటర్‌లో మహాధర్నా డిమాండ్ల కరపత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యాళ్లబండి నారాయణమూర్తి, అయినపూడి బాబూరావు, తాళ్లూరి రాము, గిద్దా శ్రీను, కనకరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

నరసాపురం:వైఎన్ కళాశాల యుజి గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారాయణరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీరఘు రామారావు, జిబి మెంబర్ రెడ్డప్ప ధవేజీ, కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ గంధం శ్రీ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొల్లు : ఆధునిక పరికరాలు ఎన్నొచ్చినా పుస్తక పఠనం విలువ తగ్గదని వైసిపి పాలకొల్లు ఇన్‌ఛార్జి గుడాల గోపి చెప్పారు. పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.శాంతకుమారి, నరసింహారావు, పెద్దిరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పకడ్బందీగా రీసర్వే : ఆర్‌డిఒ

పాలకోడేరు:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే పకడ్బందీగా జరుగుతోందని భీమవరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు అన్నారు. విస్సాకోడేరు సచివాలయంలో రీసర్వేపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్‌డిఒకు సర్పంచి బొల్ల శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభకు సర్పంచి బొల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఆర్‌డిఒ శ్రీనివాసులు రాజు మాట్లాడారు. వందేళ్ల తర్వాత రీసర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సర్వేకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ హుస్సేన్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై హర్షం

భీమవరం రూరల్:భీమవరం నియోజకవర్గ టిడిపి, జనసేన ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో చంద్రబాబుకు బెయిల్ మంజూరైన సందర్భంగా మంగళవారం ఆయా పార్టీల నాయకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి మాట్లాడారు. జగన్ కక్షపూరితంగా చంద్రబాబుని కేసులో ఇరికించారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, జి.సుబ్బారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు రేపు వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

తాడేపల్లిగూడెం:18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్‌డిఒ చెన్నయ్య తెలిపారు. సిస్టమాటిక్ ఎలక్టోరల్ ఎన్యుమరేషన్ ప్రోగ్రాం (స్వీప్) వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడారు. ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అన్నారు. 2024 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్వీప్ ప్రోగ్రాం నోడల్ అధికారి ఎం.విశ్వనాథం, ఎలక్షన్స్ విభాగం డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, కళాశాల పాలకవర్గ కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు : ఎంపిపి

పాలకోడేరు : సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లని ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) అన్నారు. విస్సాకోడేరులో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచి బొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జెండాను మండల కన్వీనర్ కటిక శ్రీదేవి ఆవిష్కరించారు. సంక్షేమ బోర్డును ఎంపిపి చంటిరాజు ఆవిష్కరించారు. ఈ సభకు సర్పంచి శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి నాగరాజు, ఎంపిటిసిలు బి.గాంధీ పాల్గొన్నారు.

కులగణనను చట్టబద్ధం చేయాలి : కెవిపిఎస్

భీమవరం :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనను స్వాగతిస్తున్నామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు తెలిపారు. కులగణనపై ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో కెవిపిఎస్ తరపున సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు, సహాయ కార్యదర్శి చిన్నం చిన్న నాగేశ్వరరావు, కొండేటి సుధీర్ పాల్గొన్నారు. సమావేశంలో జరిగిన అంశాలను మంగళవారం క్రాంతిబాబు మీడియాకు తెలిపారు. సర్వే అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నాగేశ్వరికాలనీలో సౌకర్యాలు కల్పించాలి

పెనుగొండ:పెనుగొండలోని నాగేశ్వరికాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ తహశీల్దార్ గురుమూర్తి రెడ్డికి కాలనీవాసులు మంగళవారం వినతిపత్రం అందజేసి ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ, అంగన్‌వాడీ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. విషసర్పాల సంచారం ఎక్కువగా ఉందని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

గణపవరం:స్థానిక డిగ్రీ కాలేజీలో మంగళవారం విద్యార్థులకు రాగింగ్‌పై అగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రామానికి కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు. ఎస్ఐ వి.వెకటేశ్వరరావు రాగింగ్ వల్ల కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు పాల్గొన్నారు.

పెనుగొండ : ఎస్‌వికెపి అండ్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిసిప్లిన్ అండ్ యాంటీ రాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రమశిక్షణ, యాంటీ రాగ్గింగ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ వైవివి.అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దన్నారు. ఎస్ఐ డివిఎన్.రమేష్ మాట్లాడారు. రాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శశికుమార్, ఎస్.సూర్యనారాయణ, టి.రమేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

తణుకురూరల్ :అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని, విద్యార్థినులు విపత్తుల సమయంలో తమవంతు పాత్ర పోషించాలని కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ అన్నారు. మంగళవారం విద్యార్థినులకు అగ్నిమాపక శాఖ వారు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నివారించాలి అవగాహన కల్పించారు.

కవిటంలో దూడల ప్రదర్శన

పోడూరు:పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన, అందాల పోటీలు కవిటం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంవత్సరంలోపు దూడలు 32 పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పాల్గొన్న దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మిగతా దూడలకు కన్సలేషన్, మెడికల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఉప సంచాలకులు ఎల్‌కె.సుధాకర్, జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి సుమంగళి, సర్పంచి చుట్టుగుల్ల పూర్ణిమ, పోడూరు సహాయ సంచాలకులు జయకర్ జాన్సన్ పాల్గొన్నారు.

మద్ది శేషయ్య సేవలు చిరస్మరణీయం

తాడేపల్లిగూడెం: కమ్యూనిస్టు నేత, దండగర్ర గ్రామ తొలి సర్పంచి మద్ది శేషయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మద్ది శేషయ్య 33వ వర్ధంతి మంగళవారం దండగర్రలో నిర్వహించారు. శేషయ్య స్మారక స్తూపం వద్ద సిపిఐ కార్యకర్తలు నివాళులర్పించారు. సభకు సర్పంచి పిల్లా రాంబాబు అధ్యక్షత వహించి మాట్లాడారు. మద్ది శేషయ్య కృషితోనే తమ గ్రామ పంచాయతీ ఏర్పడిందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒ.యస్. నెం. 31/2015

Between:
శ్రీ మాదాల ఉదయ్ కిరణ్ -వాది
AND
శ్రీమతి దండమూడి అనురాధ వగైరా -ప్రతివాదులు

To:
3వ ప్రతివాది: శ్రీమతి కాకర్ల విజయలక్ష్మి, భర్త: లేటు నరసింహమూర్తి, కాలేజ్ రోడ్, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో దావా సంగతులు తెలియజేయు నిమిత్తం 3వ ప్రతివాదికి శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు దావా సమన్లు పంపినప్పటికి సదరు 3వ ప్రతివాది బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా దావా సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు దావాలో మీకు ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 21-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆత్మూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
ది.20-11-2023 సెల్: 9849847197

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 55/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల వెంకటలక్ష్మి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, డో.నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డో.నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 72/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల సుశీల అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల సుశీల, W/o. రాజేశ్వరరావు, డో.నెం. 4-85, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాజేశ్వరరావు, S/o. వెంకటరత్నం, డో.నెం. 4-85, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 205/2021

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...వాది
అండ్
మీసరపు రవి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-2: రాయి శ్రీను, S/o. సాహెబ్, డో.నెం. 23-2-3, 10వ వార్డు, ఎంబేరియన్ పేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 54/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల సావిత్రి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల సావిత్రి, W/o. లక్ష్మణ, డో.నెం. 4-115, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, డో.నెం. 4-115, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 98/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల గాయత్రి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల గాయత్రి, W/o. రాము, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. .... 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 125/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల కేదారేశ్వరి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల కేదారేశ్వరి, W/o. ఎర్రయ్య, డో.నెం. 4-125, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల ఎర్రయ్య, S/o. సూరన్న, డో.నెం. 4-125, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 73/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల గాయత్రి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల గాయత్రి, W/o. రాము, డో.నెం. 4-120, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డో.నెం. 4-120, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 91/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల ఉమాదేవి అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల ఉమాదేవి, W/o. వెంకటరత్నం, డో.నెం. 2-22, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 61/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల ప్రసాద్ అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల ప్రసాదు, S/o. వెంకటరత్నం, డో.నెం. 5-114, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సత్యవతి, W/o. ప్రసాదు, డో.నెం. 5-114, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 126/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
వేముల సీత అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల సీత, W/o. నారాయణ, డో.నెం. 4-120, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల లక్ష్మణరావు, S/o. మోహనరావు, డో.నెం. 2-11/ఎ, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 172/2019

బిట్వీన్:
విజయ బ్యాంకు, నరసాపురం బ్రాంచి ప్రస్తుతం బ్యాంకు ఆఫ్ బరోడా, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...వాది
అండ్
పాలపర్తి రాజుకుమార్ అండ్ అనదర్ ...ప్రతివాది/ ప్రతివాదులు

సమన్స్ టు:
మాదేటి నర్సింహస్వామి, S/o. రామాంజనేయ దాసు, డో.నెం. 4-118, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 07-12-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:21-11-23 ఫోన్ నెం.08814-274628